www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 29 మే 2023
5
చిత్తూరు

నేడు నగర పాలక కార్యాలయంలో 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరవాసుల సమస్యల పరిష్కారం కోసం చిత్తూరు నగరపాలక కార్యాలయంలో సోమవారం 'స్పందన' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ జె.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక ఆవరణలో సోమవారం (29.5.2023) ఉదయం 10.30గంటల నుంచి స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమానికి హాజరయ్యే వారు మాస్కులు ధరించి, కోవిడ్-19 నిబంధనలను పాటించాలని కోరారు. స్పందన కార్యక్రమానికి నగరపాలక శాఖాధిపతులు హాజరు కావాలన్నారు. అన్ని వార్డు సచివాలయల్లోనూ సాయంత్రం 3 నుంచి 5 గంటల మధ్య స్పందన కార్యక్రమం జరుగుతుందని నగరవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటుగా నగరపాలక సంస్థ కాల్‌సెంటర్ నెంబర్ 08572 232745, వాట్సప్ నంబర్ 98499 07885 ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు.

నేడు జిఎస్ఎల్వి-ఎఫ్ 12 రాకెట్ ప్రయోగం

ఆదివారం ఉదయం 7.12 గంటలకు కౌంట్ డౌన్ ప్రారంభం

ప్రజాశక్తి- సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో రాకెట్ ప్రయోగానికి రంగం సిద్ధం చేసింది. తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి నేటి ఉదయం 10 గంటల 42 నిమిషాలకు జిఎస్ఎల్వి -ఎఫ్12 రాకెట్‌ను ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఈ ప్రయోగానికి ఉదయం 7.12 గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. 7.30 గంటల వరకు కౌంట్‌డౌన్ ప్రక్రియ కొనసాగిన అనంతరం జిఎస్ఎల్వి- ఎఫ్12 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ రాకెట్ ద్వారా ఎన్‌విఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఈ ప్రయోగం జరిగింది. 2232 కిలోల బరువు ఉండే ఎన్‌విఎస్ -01 అనే నేవిగేషన్ ఉపగ్రహాన్ని భూదవ కక్షలో ప్రవేశ పెట్టనున్నారు. ఈఉపగ్రహం ద్వారా బహుళ ప్రయోజనాలు సమకూరనున్నాయి. ప్రస్తుతం మొబైల్‌ఫోన్‌లలో వాడుతున్న జిపిఎస్ తరహాలో నేవిగేషన్ ఉపగ్రహం సేవలు అందిస్తుంది. దీంతో పాటుగా భూగోళ, సముద్ర మార్గాలలో దారి చూపడానికి వైమానిక ప్రయోజనాల కోసం ఉపయోగపడుతుంది. వ్యవసాయ రంగానికి, విమానాల సర్వీసులకు, అత్యవసర ప్రయోజనాలకు, సముద్రంలో మత్య సంపదను గుర్తించడానికి, వివిధ ప్రభుత్వశాఖల ప్రయోజనాల కోసం ఈఉపగ్రహం ప్రధానంగా ఉపయోగపడుతుంది. 51.7మీటర్లు ఎత్తు, 420 టన్నులు బరువు కలిగిన జిఎస్ఎల్వి -ఎఫ్12 రాకెట్ మొత్తం మూడు స్టేజిలు ఉంటుంది. రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం 18నిమిషాల నుండి 19 నిమిషాల మధ్య సమయంలో ఎన్‌విఎస్-01 ఉపగ్రహాన్ని నిర్దిష్ట కక్షకు చేర్చడం జరుగుతుంది. ఈఉపగ్రహం 12సంవత్సరాల పాటు సేవలు అందించే విధంగా ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించారు. గతంలో ప్రయోగించి ఉన్న నేవిగేషన్ ఉపగ్రహాలకన్నా అత్యంత అధునాతన సాంకేతిక పరికరాలను ఈ ఉపగ్రహంలో పొందుపరచడం జరిగింది.

గాలివాన బీభత్సం

మామిడి రైతులకు అపారనష్టం

ప్రజాశక్తి- కార్వేటినగరం:

మామిడి రైతులకు శనివారం రాత్రి కురిసన గాలివానతో అపార నష్టం వాటిందని రైతులు నాగరాజు, మునీంద్ర రాజు తెలిపారు. చేతికి అందే సమయంలో గాలివానకు తోటలోని కాయలు రాలిపోయాయని, దీని వలన లక్షలతో నష్టం వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నష్టంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నామన్నారు. ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు.

నేలకూలిన కోళ్లఫారం

బైరెడ్డిపల్లి: మండలంలోని చలగానిపల్లి, ఆకులకొత్తూరు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం కురిసిన వడగళ్ల వానకు మామిడి చెట్లు నేలకూలడంతో పాటు, మామిడి కాయలు నేలరాలాయి. పంట చేతికందే సమయంలో రాయిపోవడంతో రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు. అలాగే మండలంలోని బేలుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బేలుపల్లి గ్రామసమీపాన చిత్తూరు గ్రామానికి చెందిన సురేష్ కోళ్లఫారం ఆదివారం కురిసిన గాలివానకు నేలకూలింది. రూ.5లక్షల మేర ఆస్తి నష్టం వాట్లిందని బాధితులు తెలిపారు. గ్రామ రెవెన్యూ అధికారి నష్టంపై అధికారులకు నివేదికను పంపారు.

నేలకూలిన కోళ్ల ఫారంను పరిశీలిస్తున్న వీఆర్ఓ

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

జిల్లాలో గాలివాన బీభత్సంతో మామిడి, టమోటా రైతులు భారీస్థాయిలో నష్టపోయారని, వారి పంటలను పరిశీలించి నష్టపరిహారాన్ని రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. చిత్తూరు జిల్లాలో విస్తారంగా మామిడి రైతులు ఉన్నారని అదే జీవనాధారంగా ఉంటున్నారు. దిగుబడి తక్కువ అయినప్పటికీ సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో ఉన్న పంటతోనైనా సరిపెట్టుకోవాలని ఆశతో రైతాంగం మొన్నటి వరకు ఉన్నది. అయితే రెండు రోజులుగా గాలివాన బీభత్సంతో ఉన్న మామిడి పంట కూడా పూర్తిగా రాలిపోయిన పరిస్థితి నెలకొంది. గతంలో అధికారులు మామిడి రైతులకు ధర నిర్ణయించడంలో రైతులను సంప్రదించకుండా కేవలం మామిడి పరిశ్రమలు యాజమాన్యాలతో సంప్రదించి అతితక్కువ రేటును నిర్ణయించారు. అయితే ప్రస్తుతం పంట రాలిపోవడంతో ఇంకా తక్కువగా రేటు నిర్ణయించే పరిస్థితి ఉంది. రైతాంగానికి గిట్టుబాటు లేక అప్పులపాలైన రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. దీంతోపాటు టమోటా రైతులు కూడా ధరలు లేక అల్లాడుతున్న సందర్భంలో ఈ వర్షం వలన ఉన్న పంట కూడా పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఉందన్నారు. ఉద్యానశాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో చిత్తూరు జిల్లాలోని అన్ని మండలాల్లోనూ అన్ని రకాల పంటలను పరిశీలించి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమీక్ష చేసి నష్టపరిహారాన్ని శాస్త్రీయ పద్ధతిలో గుర్తించి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

నేడే సఫాయి కర్మచారి

జాతీయ కమిషన్ ఛైర్మన్ పర్యటన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు పట్టణంలో సోమవారం మధ్యాహ్నం సఫాయి కర్మచారి జాతీయ కమిషన్ ఛైర్మన్ ఎం.వెంకటేషన్ పర్యటిస్తారని సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిణి డాక్టరు రాజ్యాలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు చిత్తూరు పట్టణంలో సఫాయి కర్మచారి కాలనీ పరిశీలించి, అనంతరం మధ్యాహ్నం 3గంటలకు, జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పిలతో కలసి మునిసిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, డివియుసి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు చీఫ్‌టెర్మినల్ మేనేజర్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, యూనియన్ లీడర్స్, అసోసియేషన్స్ సభ్యులు, ఔట్‌సోర్స్ ఉద్యోగస్తులు, కాంట్రాక్టర్స్ సఫాయి కర్మచారి వారిని కలుసుకోవడం జరుగుతుందని, 6గంటలకు చిత్తూరు నుండి బయలుదేరి తమిళనాడుకు వెళ్ళతారని ఆమె ఆప్రకటనలో తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు

ఉదయం 53.02 శాతం, మధ్యాహ్నం 52.57 శాతం హాజరు : కలెక్టర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ- 2023 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షా కేంద్రాలను కలెక్టర్ పర్యవేక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతిలో నిర్వహించిన 13పరీక్షా కేంద్రాలలో సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షలు 6333 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ఉదయం 3358 మంది 53.02శాతం, మధ్యాహ్నం 3329 మంది 52.57 శాతంగా హాజరయ్యారని తెలిపారు. పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుంచి బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. తిరుపతి ఆర్‌డిఓ కనక నరసారెడ్డి పరీక్షాపత్రాల కస్టోడియన్ రెండు సెషన్లలో అన్ని పరీక్షా కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. అభ్యర్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పరీక్షలు రాయడానికి బెంచ్‌లు, తాగునీరు, మెడికల్ క్యాంపులు, రవాణా సౌకర్యం వంటివి ఏర్పాటు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఉదయం 8.30గంటలకు, మధ్యాహ్నం 1.30గంటలకు పరీక్ష సమయానికి గంట ముందే రెండు సెషన్లకు అభ్యర్థులకు ప్రవేశం కల్పించామని ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని తెలిపారు. కేంద్ర యుపిఎస్సి నిబంధనల మేరకు అన్నివిధాలా పకడ్బందీ చర్యలు చేపట్టి పరీక్షలు నిర్వహించామని, అన్ని శాఖల సమన్వయంతో పరీక్షల నిర్వహణ విజయవంతమైందని తెలిపారు.

పాఠ్యాంశాలలో

డార్విన్ సిద్ధాంతాన్ని కొనసాగించాలి: జెవివి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా కిరణ్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నుంచి ఎస్‌వి ఆర్ట్స్ కాలేజీ ఐన్స్టీన్ విగ్రహం వరకు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంఎల్‌సి గేయానంద్ మాట్లాడుతూ ఎన్‌సిఇఆర్‌టీ పదవ తరగతి పాఠ్యాంశాలు తొలగించడం సమంజసం కాదని దానిని కొనసాగించాలని కోరారు. డార్విన్ 1859లో 'జీవజాతుల పుట్టుక' (ఒరిజిన అఫ్ స్పెసస్) గ్రంథం వెలువరించిన నాడే సంచలనం సష్టించిందని అన్నారు. జీవ పరిణామాన్ని డార్విన్ లెక్కకు మిక్కిలి రుజువులతో సిద్ధాంతీకరించాడని తెలిపారు. ఈ పరిణామం ప్రకృతి ఎంపికకు లోబడి ఉంటుందని సూత్రీకరించాడన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ రాజ్యంగంలోని ఆర్టికల్ 51ఏ (హెచ్)ను అనుసరించి శాస్త్రీయ దక్పథం పెంపొందించేందుకు విజ్ఞాన్ ప్రసార్‌ను ప్రారంభించడం జరిగిందని, విద్యార్థుల కోసం సైన్స్‌క్లబ్‌లు ప్రారంభించి పరిశోధనలు ప్రోత్సహిస్తున్న సంస్థను రద్దు చేసి ఒక సెల్‌ను ప్రారంభించడం మంచిది కాదని అన్నారు. విజ్ఞాన ప్రసార్‌ను రద్దు చేయకూడదని కోరారు. జెవివి రాష్ట్ర ప్రధానకార్యదర్శి మురళీధర్, రాష్ట్ర కమిటీ సభ్యులు త్రిమూర్తులు, సత్యనారాయణ, రామారావు, సుబ్రమణ్యం, తిరుపతి అమీర్, జయరామిరెడ్డి, బిర్లా నాయుడు, నాగేంద్ర పాల్గొన్నారు.

వసతులు నిల్.. పని ఫుల్..!

ఎంతమంది ఉన్నా వంద రోజులే పని

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు:

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనల వలన పేదలకు ఇబ్బందులు తప్పడం లేదు. జాబ్‌కార్డులు ఎంత మందికి ఉన్నా అందరికీ కలిపి వందరోజులు మాత్రమే పని కల్పిస్తుండటంతో పనులు దొరకని పరిస్థితి నెలకొంది. గతంలో ఉమ్మడి కుటుంబంలో ఉండి వివాహం అనంతరం వేరుగా ఉంటున్న వారు చాలామంది ఉన్నారు. వారంతా కొత్త కార్డులు మంజూరు చేయాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అందరికీ వేరువేరుగా వందరోజులు పని కల్పించకుండా ఉమ్మడిగా వందరోజులే పనులు కల్పిస్తున్నారు. దీంతో ఆ పని దినాలు సరిపోక కుటుంబపోషణ భారమైందని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంగాధర నెల్లూరు మండలంలోని 32 గ్రామపంచాయతీలో 12,846 కుటుంబాలు జాబ్‌కార్డులు కోసం రిజిస్ట్రేషన్ చేసుకోగా వారిలో 24,056 మంది కూలీలు ఉన్నారు. మండలంలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 65,600 పనిదినాలు కూలీలకు పనికల్పించగా, ఈ ఏడాది లక్ష్యం 2,91,881 పనిదినాలు కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్లు అధికారులు నిర్ణయించారు. కూలీలు ప్రతిరోజు దాదాపు పనులకు వెళుతున్నారు. ప్రస్తుతం రూ.180ల నుంచి రూ.240లకు మించి రావడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబం అంతా ఒకే జాబుకార్డుపై ఉండడంతో పనిరోజులు తగ్గుతున్నాయని, వేరువేరుగా ఉంటే తక్కువ పనిదినాలు వస్తాయని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఉమ్మడి కుటుంబం నుంచి వేరుపడిన వారికి వేరుగా కొత్తకార్డులు ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలు కోరుతున్నారు.

ఏళ్ల తరబడి పనులు చేస్తున్నా ఉపాధి హామీ కూలీలకు కూలి రూ.250లకు దాటకపోవడం సమంజసంగా లేదని వాపోతున్నారు. మారుతున్న కాలానుగుణంగా పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు ప్రకారం ఉపాధి హామీ పథకంలో సైతం రోజుకి కనీసం రూ.500లు వచ్చే విధంగా కూలి గిట్టుబాటు కల్పించాలని పలువురు కూలీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

పని వస్తేనే పూట గడుస్తుంది

- కె.గోవిందమ్మ, ఉపాధి కూలి, బాలయ్యకొత్తూరు.

మాకు ఉపాధి పనులు తప్ప మరి ఇతర ఆదాయమార్గాలు లేవు. పనులు చేస్తే వచ్చే కూలితోనే పూట గడుస్తుంది. నా వయసు 70 సంవత్సరాలు దాటినా విధిలేక, పూట గడవక ఉపాధి పనులు చేస్తున్నాను. ఎంత కష్టపడినా గిట్టుబాటు కూలి రావడం లేదు. వేరే ఆదాయ మార్గాలు లేకపోవడంతో ఈ పనులులే చేస్తున్నాను.

ఉపాధి కూలి రేట్లు పెంచాలి..

- పూజారి చిన్నబ్బ, ఉపాధి కూలీ, బాలయ్యకొత్తూరు

ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు రోజుకి ఇచ్చే కూలీల రేట్లు ప్రస్తుతం ఉన్న నిత్యావసర ధరలకు అనుగుణంగా పెంచాలి. ఎంతోకాలంగా పాత కూలీలు రేట్లుతోనే ఉపాధి పథకాన్ని నడుపుతున్నారు. కష్టానికి తగ్గ కూలి రావడం లేదు. కూలీలు రేట్లు విషయంలో కేంద్రప్రభుత్వం మార్పు చేసి న్యాయం చేయాలి.

అందరికీ పనులు కల్పించేలా చూస్తాం..

- శ్రీదేవి,ఎంపిడిఓ, ఏపీఓ శ్రీనివాసులు

ఉమ్మడి కుటుంబంలో జాబ్‌కార్డులో ఉన్న వేతనదారుడికి వివాహం జరిగితే అతడి భార్యకు కొత్త జాబ్‌కార్డు మంజూరు చేస్తున్నాం. తల్లిదండ్రులతో పాటు కుమారుడి పేరు తొలగించి భార్య కార్డులో మార్చేందుకు అనుమతులు ఉన్నాయి. జాబుకార్డులో ఉన్న ప్రతి కూలికి పనులు కల్పిస్తాం.

బైరెడ్డిపల్లి: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు క్షేత్రస్థాయిలో వసతులు, వేసవి వేతనం నిల్.. పని ఫుల్ అన్నట్లుగా ఉంటోంది. పని ప్రదేశంలో కూలీలకు కల్పించాల్సిన నీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, వైద్యం వంటి సౌకర్యాలు జాడే కాన రాలేదు. అయితే ఇక్కడ చాలా మంది ఉపాధి పనులే ఆధారంగా జీవనం సాగిస్తున్నారు. దీంతో కూలీలు అరకొర వసతులతోనే పనులు చేసుకుంటున్నారు. మండలంలోని కంభంపల్లి పంచాయతీ పరిధిలోని దాసబండ్ల కొత్తచెరువు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు భాగంగా ప్రజాశక్తి వారిని పలకరించగా పనిప్రదేశంలో కూలీలు పడుతున్న ఇబ్బందులను తెలిపారు.

ఈ పనులే జీవనాధారం

- పిఆర్.జయమ్మ, ఉపాధి కూలి కంభంపల్లి

నాకు 30 ఏళ్ల క్రితం జయరామిరెడ్డితో వివాహమైంది. పిల్లలు పుట్టలేదనే కారణంతో నన్ను నా భర్త వదిలేశాడు. అప్పటి నుంచి ఒంటరిగా కూలి పనులు చేసుకుంటూనే జీవనం సాగిస్తున్నాను. ఒంటరి మహిళా ఫించన్‌కు ఎన్నిసార్లు నమోదు చేసుకుంటున్నా ప్రభుత్వ అధికారులు ఇవ్వడం లేదు. దీంతో బతకడానికి ఉపాధి పనులు చేసుకుంటున్నాను. వేసవి కాలంలో ఇచ్చే వేసవి వేతనం పెంచి ఇస్తే మా జీవనానికి ఆధారంగా ఉంటుంది.

డిఎస్పికి కృతజ్ఞతలు తెలిపిన జాతర కమిటీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతి సంవత్సరం చిత్తూరు పట్టణంలో అత్యంత వైభవంగా జరిగే చిత్తూరు గంగమ్మ జాతరలో భాగంగా ఈనెల 16,17 తేదీల్లో జరిగిన జాతరలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ప్రశాంత వాతావరణంలో జాతర జరిపించిన చిత్తూరు పోలీసులకు జాతర నిర్వాహకులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చిత్తూరు డిఎస్పీ కె.శ్రీనివాసమూర్తిని డిఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కల్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అనంతరం జాతర సమయంలో ప్రజల కోసం తీసుకున్న జాగ్రత్త చర్యలు, ట్రాఫిక్ నిబంధనలు ఎప్పుడు లేని విధంగా ఉన్నాయని కొనియాడారు. ఎస్ఐ, సిబ్బందితో నిరంతరం పర్యవేక్షించే విధంగా ఏర్పాటు చేసి జాతర ప్రదేశాలలో మైకులు అమర్చి మైకులను ఇంటిగ్రేటెడ్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు అనుసందానించి పర్యవేక్షించి జాతర సజావుగా జరిపించిన చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, చిత్తూరు డి.ఎస్పీ శ్రీనివాస మూర్తి, చిత్తూరు జిల్లా ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు, సిబ్బందికి జాతర నిర్వాహకులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు మెరుగైన వైద్యం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

చిత్తూరు నగర పాలకసంస్థలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న ప్రవీణ్‌కుమార్ (41), ఆదిలక్ష్మి (32) శనివారం విధులు ముగించుకుని ద్విచక్రవాహనంపై వరికిపల్లి సమీపంలో బెంగళూరు నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారన్న విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశాల మేరకు వీరికి మెరుగైన వైద్యసేవ కోసం రాణిపేట సిఎంసికి తీసుకువెళ్లారు. అక్కడ డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యసేవలు అందించడం జరిగిందని, జిల్లా ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. ప్రవీణ్ కుమార్‌కు కుడికాలు ప్యాక్చర్ అయిందని, ఆదిలక్ష్మికి కుడివైపు తలకు బలమైన గాయం అయిందని ఇద్దరికి సర్జరీలు చేయడం జరిగిందని ప్రస్తుతం వీరి పరిస్థితి కొంతవరకు మెరుగుపడిందని డాక్టర్లు తెలిపారని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ డాక్టర్ అరుణ ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకుంటున్నారు.

విద్యార్థులకు యోగపై అవగాహన

ప్రజాశక్తి-సోమల: వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులతో యోగా ఆసనాలను గ్రంథాలయ అధికారి రామకృష్ణ వేయించి వారికి యోగపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు చదువుతోపాటు యోగా అవసరమని, యోగా నేర్చుకొని యోగాసనాలు చేయడంతో జ్ఞాపకశక్తి, ఆరోగ్యం పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ కబడ్డీ పోటీలకు విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని శ్రీ సాయి చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థిని ముబారక్ జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్‌లు రామచంద్ర, వెంకటేశు, రాజేంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముబారక్ అనే ఈ విద్యార్థిని సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో రెండవ సంవత్సరం ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. క్రీడల్లో ప్రావీణ్యం చూపిస్తున్న ఈ విద్యార్థినికి కళాశాల యాజమాన్యం రెండు సంవత్సరాలుగా ఉచిత విద్యను అందించి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించారన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో రాణించడంలో ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు, తనకు స్కూల్ స్థాయి నుంచి కబడ్డీ పోటీలలో శిక్షణ ఇచ్చినటువంటి ఉపాధ్యాయులకు కళాశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ విద్యార్థినికి కళాశాల యాజమాన్యం తదుపరి తను చదవబోయే ఏ కోర్సుకైనా వారి కళాశాలలో ఉచిత విద్యను అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని దండపల్లి పంచాయతీకి చెందిన పలు గ్రామాల్లో క్రియాశీలకంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు 30 మంది వైసీపీలో చేరినట్లు ఆదివారం వైసీపీ నాయకులు తెలిపారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే వెంటకే గౌడ పార్టీ కండువాలనుకొప్పి స్వాగతించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు తమకు ఆనందాన్ని కలిగిస్తున్నా యన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉన్నా గౌరవం దక్కలేదని, అందుకే వైసీపీలో చేరుతున్నామని వారు తెలిపారు.

త్వరితగతిన సబ్ స్టేషన్ల నిర్మాణాన్ని పూర్తి చేయండి

ప్రజాశక్తి-సోమల: సదుం మండలంలో నిర్మాణ దశలో ఉన్న సబ్‌స్టేషన్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శివప్రసాద్ రెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని తిమ్మానాయన పల్లి, జోగువారి పల్లి సబ్ స్టేషన్ల నిర్మాణాలను ఆయన తన బందంతో కలిసి పరిశీలించి సిబ్బందికి సూచనలను అందజేశారు. ఒక్కో సబ్ స్టేషన్ నిర్మాణం రూ.3 కోట్లతో నిర్మించడం జరుగుతోందని, ఇప్పటికే పూర్తి కాగల దశలో తిమ్మానాయన పల్లి, జోగువారి పల్లి సబ్ స్టేషన్లు ఉన్నాయని, అదే విధంగా ఊటుపల్లి, తాటిగుంట పాలెం సబ్‌స్టేషన్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. రంగనాథం మిట్ట వద్ద నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన జరుగుతోందని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కన్‌స్ట్రక్షన్స్ దామోదర్, డీఈఈ రమేష్, ఏఈ కన్‌స్ట్రక్షన్స్ సుబ్రమణ్యం, సదుం ఏఈ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి-గంగవరం: మండలంలో ఖరీఫ్–2023కి సంబంధించి వేరుశనగ విత్తనాలకు ఇప్పటివరకు 2548 మంది రైతులు 941.1 క్వింటాళ్లకు ముందస్తుగా డబ్బు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి సరిత తెలియజేశారు. ఆదివారం వేరుశనగ విత్తన కాయల పంపిణీని శాసనసభ సభ్యులు ఎన్.వెంకటే గౌడ మండలంలోని దండపల్లి గ్రామంలో ప్రారంభించి రైతులకు పంపిణీ చేసినట్లు ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటరమణ, ఎంపీడీవో శివప్రసాద్, ఎన్.ఆర్.హేమలత, రైతులు పాల్గొన్నారు.

మహానాడులో మండల నాయకులు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెదేపా మహానాడు బహిరంగ సభలో మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు అమర్‌నాథ్ రెడ్డిని వారు కలిసి పలమనేరు నియోజకవర్గ స్థాయిలో పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలను చర్చించారు. మహానాడు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి రాబోయే ఎన్నికల్లో గెలుపొంది రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని వారు అన్నారు. మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద, ప్రధాన కార్యదర్శి చలపతి, ఎంపిటిసి సభ్యులు సుబ్రమణ్యం, మండల ఐటిడిపి అధ్యక్షుడు జె.సుబ్రమణ్యం, తుర్లపల్లి పార్టీ అధ్యక్షుడు బాలాజీ, తెలుగు యువత పగడాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: మాజీ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శతజయంతి పురస్కరించుకొని ఆదివారం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి పూజా కార్యక్రమం నిర్వహించి ఆయనకు ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తొమ్మిది నెలల కాలంలోనే తెలుగుదేశం పార్టీ స్థాపించి ఘన విజయం సాధించి ఏకైక పార్టీ దేశంలో తెలుగుదేశం పార్టీ ఒకటేనని, అదేవిధంగా పేద బడుగులకు పక్కా గహాలు నిర్మించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, సీఎం టి త్యాగరాజన్, కంద, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకుడు గుర్రప్ప, సీఎం విజయ, యువరాజులు నాయుడు, ముని చంద్ర నాయుడు, కమలాకర్ నాయుడు, పాల్గొన్నారు.

సోమల: నటసార్వభౌమ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా పుంగనూరు ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్ అభిమానులు, యువతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఆదివారం నివాళులు అర్పించారు. పెద్ద ఉప్పరపల్లి బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి యువకులు పాలాభిషేకం చేసి పూలమాలవేసి ఘన నివాళులను అర్పించి పలువురికి మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో రామచంద్ర యాదవ్ యువ దళం సభ్యులు ఈశ్వర్, భాను ప్రకాష్, తరుణ్, బాలకష్ణ, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

● మండల, పెద్ద ఉప్పరపల్లి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి కనీసం పూలమాల వేయడం, విగ్రహాన్ని శుభ్రం చేయకపోవడం గమనార్హం. శతజయంతి రోజు కూడా ఆయన విగ్రహాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు గుసగుస లాడుకున్నారు.

గంగవరం: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శత జయంతి దినోత్సవ కార్యక్రమాన్ని ఆ పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలియజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సోమల



చిత్తూరు అర్బన్

పెనుమూరు: మండలంలోని సాతంబాకం, మఠంపల్లి గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మాజీ ఎంపీపీ వీరపల్లె హరిబాబు నాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టిడిపి పార్టీ పతాక ఆవిష్కరణ చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు మనోహర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సలాం, ఉత్తవాండ్ల ఊరు మాజీ సర్పంచ్ మునిరత్నం నాయుడు, హేమాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అనంతరం నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకుడు వాసుదేవ రెడ్డి, టిడిపి నాయకులు రాజేంద్రరెడ్డి, రవి యాదవ్, నటరాజు, సందాని, జగన్నాథం, వెంకట శివప్రసాద్, కృష్ణమరాజు, లక్ష్మణరాజు, మునికష్ణ తదితరులు పాల్గొన్నారు.

వి.కోట: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు శత జయంతి దినోత్సవాన్ని వి.కోటలో అభిమానులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల తెలుగు యువత అధ్యక్షులు శబరిష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పార్టీ నేతలు వెంకట రామప్ప, నారాయణరాజు, మురుగేష్, మంజునాథ్, నారాయణ, మునిరత్నం దాస్ పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ అని మాజీ ఏఎంసీ ఛైర్మన్ జయచంద్ర నాయుడు అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు మండల కేంద్రంలోని మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. శేషాపురం గ్రామం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోక ప్రకాష్ నాయుడు, మురళి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ధరణి, నాయకులు మోహన్ నాయుడు, రాధిక, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా రాజమహేంద్రవరం మహానాడులో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు వెదురుకుప్పం మండల నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్లమెంటు అధికార ప్రతినిధి చినబాబు, జిల్లా టిడిపి మాజీ కార్యదర్శి వెదురుకుప్పం క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పి.మోహన్ మురళి, గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుండయ్య, పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండలంలోని బొమ్మువారి పల్లె గ్రామంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా స్థానిక పంచాయతీ వార్డు మెంబరు జ్యోతీశ్వర్ నాయుడు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి ఆనందోత్సవాల మధ్య వేడుకలను ఆదివారం నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు లోకేష్ నాయుడు, వెంకటేష్ నాయుడు, రమేష్ నాయుడు, మోహన్ నాయుడు, రాజబాబు పాల్గొన్నారు.

రామకుప్పం: దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ మండల నేతలు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఆదివారం టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, నేతలు సీతాపతి, సలాం సబ్, వెంకటాచలం, విజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

నగరి: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలను టీడీపీ పట్టణ అధ్యక్షులు జి.రమేష్ బాబు ఆధ్వర్యంలో నగరి టవర్ క్లాక్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు వికె ఎస్ వాసు, ఎం కృష్ణారెడ్డి, గుణశేఖర్, నాయుడు, మహేంద్ర, బాబు పాల్గొన్నారు.

గంగవరం

గ్రామ వాలంటీర్ల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-పెనుమూరు: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో గ్రామ వాలంటీర్ల సేవలు ప్రశంసనీయమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి పేర్కొన్నారు. ఆదివారం పెనుమూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి డిప్యూటీ సీఎం ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందించడంలో గ్రామ వాలంటీర్ల పాత్ర కీలకమన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు గ్రామ వాలంటీర్లు ద్వారా ప్రభుత్వం అందిస్తోందన్నారు. కరోనా కాలంలో కూడా గ్రామ వాలంటీర్లు ప్రజలకు ఎంతో సేవ చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు సేవా రత్న, సేవా మిత్ర, సేవ వజ్ర అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివయ్య, తహశీల్దార్ విజయభాస్కర్, ఎస్సై అనిల్ కుమార్, ఈవోపీఆర్డీ ప్రభు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా బడుగు, బలహీన వర్గాలకు చేసిందేమీ లేదు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసిందేమీ లేదని ఎమ్మెల్యే వెంకటే గౌడ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీలో రాగిమాకులపల్లి, కడపల్లి ఎస్టీ కాలని, గౌదమాకులపల్లి, చల్లావారిపల్లి, తిరుమల కొండయ్యపల్లి, బొంతలవారిపల్లి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మీ గడప వద్దకే మీ ఎమ్మెల్యే కార్యక్రమం స్థానిక సర్పంచ్ కుమారమ్మ, ఎంపిటీసీ సునంద శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో 385 గహాలకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల ఆర్థిక అభివద్ధికి ప్రభుత్వమే సుమారు రూ.2.10 లక్షల కోట్లు డీబీటీ ద్వారా అర్హులైన వారికి అందించారని తెలిపారు. గత టీడీపీ పాలనలో నాయీ బ్రహ్మణులు, నేత కార్మికులు, మత్స్యకారులను విస్మరించి ఇప్పుడు ఎలాగైనా అధికారం చేపట్టాలని ఉద్దేశంతో తెదేపా నాయకులు రాష్ట్ర ప్రజల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, చేదోడు, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా ద్వారా నేరుగా డబ్బులు అందించిన ఘనత వైఎస్ జగన్ ప్రభుత్వానిదే అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, మండల కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శంకరప్ప, రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ క్రిష్ణారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సురేష, సచివాలయం కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు యోగాభిరామస్వామి నూతన మూల విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రమైన సోమల దిగువ వీధిలోని శ్రీ సీతా సమేత యోగాభిరామస్వామి వారి నూతన మూల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈనెల 29, 30, 31వ తేదీలలో నిర్వహించే విధంగా నిర్ణయించినట్టు ఆలయ ధర్మ కర్తలు, నిర్వాహకులు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు, నిర్వాహకులు మాట్లాడుతూ 29వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణం, రక్షాబంధన, వాస్తు హోమం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం ఉంటాయని, 30వ తేదీ ఉదయం 7 గంటలకు వేద పారాయణం, కలశస్థాపన, మహాగణపతి హోమం, లక్ష్మీ హోమం, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందని, సాయంత్రం నూతన మూల విగ్రహాలకు మహాస్నపనము, క్షీరాభిషేకం, హారతి ఉంటాయని రాత్రి పది గంటలకు మూల విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని తెలిపారు. 31వ తేదీ ఉదయం 6 గంటలకు కలశారాధన, మూల విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట, నూతన విగ్రహ ప్రతిష్ట హోమం, మహా కుంభాభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం జరుగుతాయని, మధ్యాహ్నం రెండు గంటల నుంచి అన్నదాన కార్యక్రమం, రాత్రి స్వామివారి కల్యాణోత్సవం జరుగుతాయని తెలిపారు.

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-నాయుడుపేట: తిరుపతిలో జూన్ 10 నుంచి 13 వరకు జరిగే సీఐటీయూ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని నాయుడుపేట కార్యాలయంలో జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి సిఐటియు అనుబంధ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ కార్మికవర్గ ఐక్యత కోసం కషి చేయాలని.. హక్కులు, కనీస వేతనాల అమలు కోసం, ఉద్యోగ భద్రత కోసం సమరశీల పోరాటాలు చేయా లని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు అన్నిటినీ రద్దు చేసి కార్పొరేటు సేవలో ఉందని.. కార్మికులు దీన్ని ప్రతిఘటించాలని ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయ కులు ముకుందా, చాపల వెంకటేశ్వర్లు, శ్యామలమ్మ, కిష్టమ్మ, రమణయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సంఘాలతోనే అభివృద్ధి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: సంఘాలతోనే అభివృద్ధి చెందుతారని విశ్రాంత ప్రిన్సిపల్ చంద్రశేఖర్ పిళ్లై అన్నారు. ఆదివారం మండలంలోని ఉషోదయ ఉన్నత పాఠశాలలో కరణం సంక్షేమ సంఘ శిక్షణ తరగతులు కార్యక్రమం కరణం సంఘ అధ్యక్షులు భాస్కర్ పిళ్లై ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం రిజిస్ట్రేషన్ అప్పుడు సంఘం విధి విధానాలను బైలాల్లో నమోదచేస్తారని, బైలాల్లో నమోదు చేసిన విధానాలను శిక్షణ తరగతులు ఒకటి అని సంఘం చేపట్టవలసిన విధివిధానాల్లో సంక్షేమ ఫలాల గురించి ప్రతి సభ్యులు తెలుసుకోవాలని, సంఘ అభివృద్ధికి ప్రతి సభ్యులు విధులు చేపట్టాలన్నారు. అనంతరం శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సలహా కమిటీ సభ్యులు షణ్ముగ పిళ్లై, దశరథ రామ పిళ్లై, ప్రధాన కార్యదర్శి రవీంద్ర ప్రసాద్, కోశాధికారి సుబ్రహ్మణ్యం పిళ్లై, రిసోర్స్ పర్సన్స్ సుబ్రహ్మణ్యం పిళ్లై, మమత, జవహర్ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల రక్తదానం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: రాజమహేంద్రవరంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో గంగాధర నెల్లూరు మండలానికి చెందిన టిడిపి నేత చల్లగుండ్ల దీపక్ నాయుడు, ఎల్లమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత సురేంద్ర బాబు రెడ్డి, తానా చెక్ పోస్ట్ చెందిన యోగేష్ నాయుడు, పాతపాలెం పంచాయతీ వేణుగోపాలపురం గ్రామానికి చెందిన సుధాకర్ నాయుడు ఆదివారం రక్తదానం చేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతుడు జావిద్

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలు.. మండలంలోని బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీకి చెందిన ఎస్ రెహమాన్ కుమారుడు ఎస్ జావిద్(21)తన స్నేహితులైన ఎస్ సల్మాన్, గణేష్‌లతో కలిసి ఆదివారం తెల్లవారుజామున రొంపిచెర్ల నుంచి పీలేరుకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడటంతో ఎస్ జావిద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

భగవద్గీత జ్ఞానమార్గం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: భగవద్గీత జ్ఞానమార్గమని ప్రబోధ సేవా సమితి అధ్యక్షులు ధనంజయ అన్నారు. ఆదివారం మండలంలోని రాగిమాను పెంట గ్రామంలో భగవద్గీత పుస్తక ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ధనంజయ మాట్లాడుతూ మహాభారత యుద్ధం సమయంలో శ్రీకష్ణుడు అర్జునుడికి ఉపదేశించినది భగవద్గీతని భగవద్గీత పట్టించడం వలన మంచి సారాంశం అందుతుందన్నారు. కార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి కమిటీ సభ్యులు మునిరత్నం, నారాయణ, ఛటర్జీ, రాజేంద్ర, ఈశ్వర్, కిరణ్, కిట్టు, మురళి, లత, కుమారి తదితరులు పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని సీపీఐ భవన్ గంధమనేని శివయ్య కష్ణారెడ్డి భవన్లో ఏపీ స్టేట్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌ను తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ క్రీడాకారులందరినీ పలకరించి పిల్లలను రాష్ట్రస్థాయి పోటీలకు ప్రోత్సహిస్తున్న వారి తల్లిదండ్రులను అభినందించారు. ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వజ్రకేఎస్ ఆర్ ఈయూతో స్నేహపూర్వక మ్యాచ్ ఆడి ఇప్పటి వరకు జరిగిన 3 రౌండ్లలో 1.5 రేటింగ్ పాయింట్లు సాధించాడు. వజ్రక్ష్ తన కెరీర్‌లో తొలి ఫిడే ఓపెన్ టోర్నమెంట్ ఆడాడు. తిరుపతి జిల్లాకు అంతర్జాతీయ పతకాలు తెచ్చిన త్రిపురాంబిక సోదరీమణుల వంటి ప్రతిభావంతులైన యువకులను ఎస్పీ స్వయంగా అందరితో ముచ్చటించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా చెస్ అసోసియేషన్ ఛైర్మన్, ఆంధ్రా చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి , తిరుపతి జిల్లా పోలీసు సిబ్బందికి చెస్ ఆటను పరిచయం చేయాలని, ఇది వారి దర్యాప్తు పద్ధతులకు తోడ్పడుతుందని పరమేశ్వరరెడ్డిని కోరారు.

నేటి నుంచి జాతీయ రోలర్ స్కై స్కేటింగ్ పోటీలు

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలో ప్రతిష్టాత్మకంగా భారత ఒలింపిక్ సంఘంచే గుర్తింపు పొందిన రోలర్ స్కై రెండో జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలు మే 29 నుంచి 30 వరకు స్థానిక తిరుపతిలోని జీవకోన విశ్వం హైస్కూల్‌లో జరగనుంది. వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలకు ఇప్పటికే 13 రాష్ట్రాల నుంచి క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. పోటీల్లో దాదాపు 150 మంది క్రీడాకారులతో పాటు స్కై అండ్ స్నోబోర్డ్ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అర్షద్, కోశాధికారి రేణుక, ఉపాధ్యక్షుడు రజాక్ పాల్గొననున్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు గ్రామ దేవత శ్రీ తాళమ్మ అమ్మవారి దేవస్థాన గౌడ పెద్దలు, గౌడ యువత ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ కూడలిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రతలు దష్టిలో పెట్టుకొని గౌడ పెద్దలు, యువత సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో చంద్రయ్య, మనోహర్, కుడమల మల్లికార్జున్, అరుముళ్ల మల్లికార్జున్, వెంపులూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL DISTRICT JUDGE,CHITTOOR
O.S. No. 887 of 2022
Between:
K.Narayanamma & another ... Plaintiffs.
And :
K.Sridevi & another ... Defendants.
SUMMONS TO 2ND DEFENDANT
To
(D2)
M.DEVENDRAN, C/o K.Sridevi, D.No.3-43/1,M.K.Puram Village, Kothapalli Post, Gudipala Mandal, Chittoor District
Sir
Please take notice that the above suit filed by the Plaintiffs K.Narayanamma & K.Padmaja for permanent injunction stands posted to **23-06-2023** for your appearance. Therefore, please be present either in person or through your advocate before the above court by **10-30 A.M on 23-06-2023** and file your written statement if any in the above suit without fail,otherwise,the above matter will be decided ex-parte.
Sd/- G.RAMESH
Advocate for Plaintiffs
Place :Chittoor Date: 27-05-2023

IN THE COURT OF THE SPL JFCM MOBILE COURT,CHITTOOR
I.A.No. 1048 /2021
O.S.No. 1058 /2021
Between:
A.Bhaskar Naidu .... Plaintiffs/Petitioner
And :
S.Sreenivasulu Naidu ... Defendant/Respondent.
NOTICE TO THE DEFENDANT/ RESPONDENT
To
S.Sreenivasulu Naidu,
S/o Narasimhulu Naidu,Hindu, aged about 40 years,Residing at Bandvandlavooru(V), Madhavaram(P), Chittoor District, AP
Sir
Please take notice that the above suit is posted to **14-06-2023** for your appearance before the said court. Please be present on the said date before the said court at 10-30 A.M either in person or through an advocate and to raise objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.
Hearing Date : 14-06-2023
Sd/- M.PAPAIAH, V.AMJAD ALI
Advocates,Chittoor